# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

02.01.2026 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 180 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

## వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ

- ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు
- బీఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు
- కేసీఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు
- తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు
- అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి
- 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- మీడియాతో సీఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 1:** పాలమూరు సహా అనేక విషయాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

మిగతా 3 లో



# సందడిగా లోక్‌భవన్

## గవర్నర్‌కు సీఎం, మంత్రుల న్యూ ఇయర్ విషెష్

న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్ఛం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

3

# భారత్ సార్వభౌమాధికారాన్ని తక్కువ చేసే యత్నం

## చైనా తీరుపై మండిపడ్డ ఎంపీ అసదుద్దీన్

భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొల గించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఖండించారు.

2



# త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2



# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

## భారీగా సాగిన మద్యం అమ్మకాలు

డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి.

2



# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

## ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్

కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం

03






# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

03

పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు



# బంగ్లాలో ఆగని దాడులు

మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో హిందూ వ్యక్తి

.. వివరాలు 4లో

# రెండేళ్లు గడిచినా హామీలపై నిర్లక్ష్యం

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు
- బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్

క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

వివరాలు 2వ పేజీలో



## మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

2




# భారత ఉద్యోగులకు అమెజాన్ ఊరట

4

# కొత్త సంవత్సరం విషాదం

స్విట్జర్లాండ్‌లో పెను విషాదం

- పేలుడుకు 40 మంది దుర్మరణం

## హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి

3



నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.

నేటి సాక్షి
కరీంనగర్ | శుక్రవారం 2 జనవరి 2026

## భారత్ సార్వభౌమాదికారాన్ని
# తక్కువ చేసే యత్నం

### చైనా తీరుపై మండిపడ్డ ఎంపీ అసదుద్దీన్



**హైదరాబాద్, జనవరి 1:** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

### మెదక్ ఎంపీ రఘునందన్ డిమాండ్



**సిద్దిపేట, జనవరి 1 :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷–లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# జీఓ 252పై త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 1:** జర్నలిస్టులను విభజించి పాలించాలనే ఆలోచనతో అక్రిడిటేషన్లలో కోత విధిస్తూ తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252ను సవరించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల నేతలు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం, ఆయన జర్నలిస్టు నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీ.ఓ 252పై ఉన్న అభ్యంతరాలను ప్రభుత్వం గమనిస్తోందని, జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా త్వరలోనే అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అందరి అభిప్రాయాలు తీసుకుని సమగ్రంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగానంద్, తెలంగాణ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్టుల యూనియన్ (తెంజు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపురావు, దెయ్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం



- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు
- బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 1:** క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు–ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మేమూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

హైదరాబాద్, జనవరి 1: నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఆర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా' అని అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 1:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, తన పరిధిలో పరిష్కరించగల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు ప్రకటించాలని ముఖ్యమంత్రిని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి, జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, కార్యదర్శులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత్, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

### భారీగా సాగిన మద్యం అమ్మకాలు

### డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

**హైదరాబాద్, జనవరి 1:** రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి.

# తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సీఈవో వినతి

**హైదరాబాద్, జనవరి 1 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి–సాట్ నెట్‌వర్క్‌ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి–సాట్ భాగస్వామ్యం' పేరుతో టి–సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి–సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి–సాట్ మొదటి స్థానంలో నిలిచి,




తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి–సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటషన్స్–2025' పేరుతో టి–సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహారణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి–సాట్‌ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి–సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి–సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి–సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299



టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్‌ఎంబీ అంటోంది. బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్దాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని సీఎం విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమిషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్ట్‌లు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్లా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

## ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్




**హైదరాబాద్, జనవరి 1 :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్ (హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# జర్మనీలో అగ్నిప్రమాదం

## తెలంగాణ విద్యార్థి మృతి

**జనగామ, జనవరి 1:** ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఇటీవలే అనేకం చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం అమెరికాలో తెలంగాణకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరవకముందే తాజాగా మరో స్టూడెంట్ మృతి చెందారు. కొత్త ఏడాది రోజున జర్మనీ లో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# కొత్త సంవత్సరం.. విషాదం

**స్విట్జర్లాండ్‌లో పెను విషాదం**
**పేలుడుకు 40 మంది దుర్మరణం**
**హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి.. 15మందికి అస్వస్థత..**

**న్యూఢిల్లీ, జనవరి 1:** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

## హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి

**హైదరాబాద్, జనవరి 1:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుపుకున్నారు. పబ్బులు, క్లబ్బులు, ఫామ్ హౌస్, రిసార్ట్స్ కొంతమంది సొంత రూముల్లో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. కొత్త ఏడాదిలో కొన్నిచోట్ల విషాదాలు చోటు చేసుకున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా 17 మంది మద్యం సేవించి చిల్ అయ్యారు. బిర్యానీ తిన్న పాండు(53) అస్వస్థతకు గురై చనిపోయాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్‌లో డ్రగ్స్‌తో ఇద్దరు యువకులు



పట్టుబడ్డారు. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ కళ్యాణ్, గోవాకు చెందిన విజయ్ డ్రగ్స్ తీసుకున్నారని,వారిని టెస్ట్ చేయగా పాజిటీవ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.



# సందడిగా లోక్‌భవన్

## గవర్నర్‌కు సీఎం, మంత్రుల న్యూ ఇయర్ విషెష్

**హైదరాబాద్, జనవరి 1:** న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్చం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారు-ద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

# పబ్బులపై ఈగిల్ టీమ్‌ల దాడులు

## డ్రగ్స్ వాడిన ఐదుగురు డీజేల అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 1:** భాగ్యనగరంలో డ్రగ్స్ వినియోగంపై ఈగల్ టీమ్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పబ్బులపై నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించారు. సిటీలోని నాలుగు ప్రముఖ పబ్బుల్లో ఈగల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అధికారుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బఫెలో వైల్డ్ వింగ్స్, షెర్లాక్ ఇల్యూషన్, వేవ్ పబ్‌లలో పనిచేస్తున్న డీజేలు డ్రగ్స్ ప్రభావంలో మ్యూజిక్ నిర్వహిస్తున్నారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో శ్రీధర్, డేవిడ్, తన్వీర్ సింగ్, మణిభూషణం, రవికృష్ణ అనే ఐదుగురు డీజేలను పోలీసులు అరెస్ట్ చేశారు. పబ్బుల్లో యువతను ఆకర్షించే విధంగా డీజేలు డ్రగ్స్ వినియోగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నారని తెలిపారు. పబ్బుల సంస్కృతిలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగ్యనగరంలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా తమ సోదాలు కొనసాగుతాయని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. పబ్బుల నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో నగరంలోని పబ్‌లపై అధికారులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

## పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు




**హైదరాబాద, జనవరి 1:** ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు

**హైదరాబాద్, జనవరి 1:** న్యూఇయర్ వేడుకలు నగరంలో అంబరాన్నాంటాయి. చిన్నా ,పెద్ద అనే తాడాలేకుండా పటాకులు కాల్చి, స్వీట్లు పంచి 2026 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఆట, పాటలతో హోరెత్తించారు. ఇళ్లు, కాలనీ అంతాటా సందడి చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. బుధవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు తనిఖీలు చేపట్టారు. కాగా, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1198 మందిపై కేసు నమోదు చేశారు.నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సవత్సర వేడుకలు సజావుగా సాగాయి.



సంపాదకీయం

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్‌ఈ పంచాయితీకి బిఆర్‌ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం–నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్‌ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷–లాన్‌చేసిందన్నది బిఆర్‌ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్‌ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్‌ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్‌ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్‌ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

## మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి

**ఢాకా, జనవరి 1:** బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణ కాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని



మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు.మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# అండర్ వరల్డ్ డాన్ ఇంట్లో సోదాలు

## మనీలాండరింగ్ కేసులో ఈడీ దాడులు

## భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత

**న్యూఢిల్లీ, జనవరి 1:** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇంద్రజీత్ ప్రైవేట్ పైనాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భంగా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

## 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్

**జయపుర, జనవరి 1:** రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప్లొజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**తిరుమల, జనవరి 1:** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది.

# ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

## ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత

**ముంబై, జనవరి 1:** నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.




# కొత్త ఏడాదిలోనూ ధరల పరుగు

## స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి



**హైదరాబాద, జనవరి 1:** కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

# భారత ఉద్యోగులకు అమెజాన్ ఊరట

## హెచ్-1బీ వీసాల ఆలస్యం..

## మార్చి వరకు వెసలుబాటు

**న్యూ ఢిల్లీ, జనవరి 1:** హెచ్–1బీ వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచి చూస్తూ భారత్‌లో ఉండిపోయిన తమ ఉద్యోగులకు అమెజాన్ ఊరట కలిగించే విషయం చెప్పింది. ఆరు రోజుల ఆఫీసు నిబంధనను సడలించి, మార్చి వరకు రిమోట్‌గా పనిచేసేందుకు వెసులుబాటు కలిగించింది. ఇందుకు కొన్ని షరతులు విధించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత ఉద్యోగులకు అడ్వైజరీ పంపినట్టు తెలిసింది. హెచ్–1బీపై అమెరికాలో పనిచేస్తూ వివిధ కారణాలతో భారత్ వచ్చిన అమెజాన్ ఉద్యోగులు.. వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా ఇక్కడే ఉండిపోయారు. ఇలా డిసెంబర్ 13 నాటికి భారత్‌కు వచ్చి, రీషెడ్యూల్ వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచిచూస్తున్న ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి 2 వరకు ఇంటి నుంచే పని చేసుకునేందుకు అమెజాన్ అనుమతి ఇచ్చింది. ఈ సమయంలో కోడింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, సంబంధిత వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకోవడం లేదా కస్టమర్లతో మాట్లాడటం వంటివి చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. వీటితోపాటు భారత్‌లో ఉన్న అమెజాన్ కార్యాలయాలకు వెళ్లకూడదని ఆదేశించింది. హెచ్–1బీ వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా అమెజాన్‌తో పాటు గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వీసా రీ–ఎంట్రీ ప్రక్రియకు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అందుకే అమెరికాను వీడి బయటకు వెళ్లొద్దని గూగుల్ ఇటీవల తన ఉద్యోగులకు సూచించిన విషయం తెలిసిందే.




# 2027 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే!

## మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి రావొచ్చు

## టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్?లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్‌కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్‌కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ



ఆటగాళ్లు (రోహిత్-కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్?కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి?. 50 ఓవర్ల క్రికెట్ ఒక అద్భుతమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ స ృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10-15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్?ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్?బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్?లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్‌ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్?కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.



## టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

**కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు**

**పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు**

**జనవరి 31 వరకు మార్పులకు అవకాశం**

భారత్ - శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను ద ృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా ద ృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించుకోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.

**ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్ జట్టు**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానొలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, అడమ్ జాంపా.

## విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్

టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరారేజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరా?టక తరఫున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇక కరా?టక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.



## డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షం

కొత్త ఏడాది వేళ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షంతో అభిమానులను హుషారెత్తించారు. SA20 లీగ్ నాలుగో సీజన్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో పర్ల్ రాయల్స్ కెప్టెన్ డేవిడ్ మిల్లర్ అదుతే ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందించారు. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై మిల్లర్ విధ్వంసం చూసి ఢిల్లీ క్యాపిటల్స్ (DC) యాజమాన్యం పండగ చేసుకుంటోంది.ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ జట్టు అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ విశ్వరూపం చూపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ టీమ్ 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో పర్ల్ రాయల్స్ టీమ్ కేవలం 35 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మార్కో యాన్సెన్, అన్రిచ్ నోర్జే ధాటికి రాయల్స్ కుప్పకూలుతుందనుకున్న సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులోకి వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు.డేవిడ్ మిల్లర్ కేవలం 38 బంతుల్లోనే 71 పరుగులు(నాటౌట్) చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. మిల్లర్‌కు తోడుగా కీగన్ (45) నిలకడగా ఆడటంతో వీరిద్దరూ ఐదో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు వెళ్లినా, మిల్లర్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే సిక్సర్‌తో జట్టును గెలిపించారు. ఈ మెరుపు ఇన్నింగ్స్ చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ కేవలం రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కే మిల్లర్‌ను దక్కించుకోవడం విశేషం.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోయినా, ఆ జట్టు బౌలర్ మార్కో యాన్సెన్ ఒక అరుదైన రికార్డు స ృష్టించారు. SA20 చరిత్రలో 50 వికెట్లు తీసిన మొట్టమొదటి బౌలర్‌గా ఆయన నిలిచారు. అలాగే 19 ఏళ్ల కుర్రాడు నకోబాని మోకోనా 4 వికెట్లతో ఆకట్టుకున్నాడు.

## రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని క్రీడా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల ద ృష్ట్యా ఆయన ఈ నిర?యం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అదుతేమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025-26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్టీవ్ స్మిత్‌ను ఓపెనర్‌గా ప్రయోగించిన ఆసీస్, భవిష్యత్తు కోసం శామ్ కొంస్టాస్ వంటి యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఖవాజా తన రిటైర్మెంట్‌పై అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, శారీరక శ్రమను ద ృష్టిలో ఉంచుకుని ఆయన 2026లో వీడ్కోలు పలకడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.

## రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్‌కు అఫ్గాన్ సిద్ధం

### రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 కోసం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తమ సన్నాహకాలను ముమ్మరం చేసింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కెప్టెన్సీలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును బోర్డు ఖరారు చేసింది. ఈ జట్టులో సీనియర్ ప్లేయర్లు అయిన గుల్బదిన్ నైబ్, ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి రావడం జట్టుకు పెద్ద బలాన్ని చేకూర్చింది.2024 టీ20 ప్రపంచ కప్‌లో అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు చేరుకుని చరిత్ర స ృష్టించిన విషయం తెలిసిందే. ఆ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్లను ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అదే ఊపును 2026 టీ20 ప్రపంచ కప్‌లోనూ కొనసాగించి.. ఈ సారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా రషీద్ సేన బరిలోకి దిగుతోంది. ఇదిలా ఉండగా.. భుజం గాయం కారణంగా జట్టుకు కొంతకాలం దూరమైన ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి జట్టులోకి రావడంతో పేస్ విభాగం బలోపేతమైంది. మరోవైపు మిడిలార్డర్‌లో స్థిరత్వాన్ని ఇచ్చేందుకు సీనియర్ ఆల్‌రౌండర్ గుల్బదిన్‌ను ఎంపిక చేశారు. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రాకతో స్పిన్ విభాగం మరింత పదునుదేరింది. అయితే యువ స్పిన్నర్ ఘజన్‌ఫర్‌ను రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. వికెట్ కీపర్ మహమ్మద్ ఇషాక్, యువ పేసర్ అబ్దుల్లా అహ్మద్‌జాయ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.అఫ్గానిస్థాన్ గ్రూప్-Dలో ఉంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 8న చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్‌లో తలపడనుంది. ప్రపంచ కప్‌నకు ముందు జనవరి 19 నుంచి 22 వరకు యూఏఈలో వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.

**అఫ్గానిస్థాన్ జట్టు ఇదే:**

రషీద్ ఖాన్ (కెప్టెన్), రహమానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహమ్మద్ నబీ, గుల్బదిన్



నైబ్, నజీబుల్లా జద్రాన్, కరీం జనత్, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, నూర్ అహ్మద్, మహమ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్.

రిజర్వ్ ఆటగాళ్లు: ఎ.ఎమ్.ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రెహ్మాన్ షరీఫీ.



## స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.

## ఫంకి బ్యూటీ డిమాండ్ బాగుంది..!

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో వస్తున్న ఫంకీ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహార్. అంతకుముందు తెలుగులో శ్రీవిష్ణు తో అల్లూరి సినిమా చేసిన ఈ అమ్మడు ఆ టైంలో సరిగా రిజిస్టర్ అవ్వలేదు కానీ డ్రాగన్ సినిమాలో అమ్మడి యాక్టింగ్ గ్లామర్ చూసి తెలుగు యువత కూడా ఫిదా అయ్యారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో కయదుకి విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఐతే తెలుగులో మళ్లీ విశ్వక్ సినిమాతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది అమ్మడు. ఫంకీ సినిమాలో విశ్వక్ తో జత కడుతున్న కయదు లోహార్ ఈ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని తన టాలెంట్ తో మెప్పించాలని చూస్తుంది. ఐతే ఫంకీ సినిమా రిలీజ్ కాకముందే కయదు లోహార్ కి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలకు అమ్మడు సైన్ చేసిందట. త్వరలోనే ఆ సినిమాల అనౌన్స్ మెంట్ వస్తాయని తెలుస్తుంది. ఫంకీ లో నిర్మాత కూతురిగా తన తండ్రి డబ్బుని ఆదా చేయాలనే పాత్రలో నటిస్తుంది కయదు లోహార్. ఈ సినిమాలో ఆమె రోల్ మరోసారి తెలుగు ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేస్తుందని అంటున్నారు. విశ్వక్ సేన్ సినిమా ఫంకీతో ఫిబ్రవరి వాలెంటైన్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అమ్మడు. చాలా తక్కువ మందికి గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా మార్కులు పడతాయి. డ్రాగన్ లో తన రోల్ తో అటు యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే తన గ్లామర్ తో ఆకట్టుకుంది కయదు. అందుకే అమ్మడికి తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు వస్తున్నాయి. ఎలాగు విశ్వక్ సినిమా తర్వాత తెలుగులో అమ్మడు బిజీ అవ్వడం గ్యారెంటీ అని తెలుస్తుంది. యువ హీరోలు కూడా కయదు తో జత కట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువ డిస్కషన్ జరిగిన హీరోయిన్ గా కయదు లోహర్ కి మంచి క్రేజ్ ఏర్పడింది. తప్పకుండా అమ్మడికి తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. విశ్వక్ సినిమాలో హీరోయిన్స్ కి బలమైన పాత్రలు పడతాయి. అనుదీప్ సినిమా కాబట్టి ఫంకీ సినిమాలో కయదు పాత్ర కచ్చితంగా ఆడియన్స్ కి ఇంప్రెస్ చేస్తుందని అనిపిస్తుంది. అల్లూరి తర్వాత డ్రాగన్ తో హిట్ కొట్టి మళ్లీ ఫంకీతో రీ ఎంట్రీ ఇస్తున్న కయదుకి ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. సినిమాలే కాదు కయదు సోషల్ మీడియా ఫోటో షూట్స్ కూడా సూపర్ హైప్ తెచ్చుకుంటున్నాయి. డ్రాగన్ లాంటి హిట్ తెలుగులో కూడా పడితే మాత్రం కయదుని ఆపడం ఎవరి వల్లా కాదనేలా పరిస్థితి ఉంటుంది.

## సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా


కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.





## కొత్త ఏడాది.. మరో బోల్డ్ స్టెప్.. భయపడేదేలేదు..

న్యూస్ రీడర్ గా కెరీర్ ను ఆరంభించి.. యాంకర్ గా జబర్దస్త్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంది అనసూయ. ముఖ్యంగా బుల్లితెరకు గ్లామర్ ను పరిచయం చేస్తూ.. కామెడీ కార్యక్రమాలలో కూడా గ్లామర్ ఒలకబోసి తన అందాలతో మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా తన వాక్చాతుర్యంతో టిఆర్పి రేటింగ్ అమాంతం పెంచేసి.. దాదాపు 9 ఏళ్ల పాటు నిర్విరామంగా జబర్దస్త్ లో కొనసాగి అందరి మన్ననలు పొందింది. అలా జబర్దస్త్ లో యాంకర్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈమె సినిమాలలో నటిగా అవకాశం అందుకొని.. మరింత క్రేజ్ దక్కించుకుంది. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప సినిమాలో దాక్షాయినిగా తన పాత్రలతో మెస్మరైజ్ చేసింది. అంతేకాదు రజాకార్ లాంటి మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రాలలో కూడా నటించి నటిగా తానేంటో నిరూపించుకుంది అనసూయ. అటు సినిమాలతోనే కాదు ఇటు సమాజంలో జరిగే పలు అంశాలపై కూడా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా స్పందించే ఈమె.. ఇటు బోల్డ్ గా ఫోటోలు షేర్ చేసి అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. అంతేకాదు ఎవరు ఏమనుకున్నా తన లైఫ్ తన ఇష్టం అంటూ స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతూ అడ్డొచ్చిన వారికి లెఫ్ట్ అండ్ రైట్ ఇస్తూ తనదైన శైలిలో దూసుకుపోతోంది. ఇక అలాంటి ఈమె న్యూ ఇయర్ 2026 సందర్భంగా ఇంస్టాగ్రామ్ వేదికగా స్విమ్ సూట్ లో కొన్ని ఫోటోలు షేర్ చేసి మరోసారి రచ్చకు తెరలేపింది. అసలే గత కొన్ని రోజులుగా మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్లకు అనసూయ తనదైన శైలిలో స్పందించింది. అటు శివాజీ కూడా ఈమె వ్యాఖ్యలపై స్పందిస్తూ.. నేను మిమ్మల్ని ఇందులోకి లాగలేదు. కానీ మీరు అడ్డొచ్చారు.. తప్పకుండా మీరు రుణం తీర్చుకుంటాను అంటూ శివాజీ కామెంట్లు చేశారు.. అయితే ఎవరు ఎన్ని కామెంట్లు చేసినా తాను మాత్రం తగ్గేదేలే అని.. ఎవరికి భయపడను అంటూ మరొకసారి అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది అనసూయ.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# మిథున్ రెడ్డిని కలిసిన గోవర్ధన్ రెడ్డి



**నేటి సాక్షి, అన్నమయ్య :** తిరుపతిలో రీజనల్ కో ఆర్డినేటర్ పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర ప్రాంతానికి చెందిన రాష్ట్ర కార్యదర్శి, లీగల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి వారితో పాటు మండల కన్వీనర్ రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, ఎంపీపీ కవిత విజయరంగేగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి మొబైల్స్ బాలకృష్ణారెడ్డి, మండలకార్యదర్శి నరేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువలు కప్పి పుష్పగుచ్చ మందించి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు పలువురు వైయస్ఆర్ సీపీ శ్రేణులు మిథున్ రెడ్డిని కలిసి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..

# కొత్త కలెక్టరేట్‌లో నూతన క్షోభ

**అధికారుల రాకతో కళకళలాడిన కలెక్టరేట్ కార్యాలయం**



**నేటి సాక్షి, అన్నమయ్య:** మదనపల్లి జిల్లా కేంద్రంగా నూతనంగా ఏర్పాటైన అన్నమయ్య కలెక్టరేట్ అధికారులతో కళకళలాడుతోంది. గురువారం ఉదయం కలెక్టరేట్ కు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావులు కార్యాలయాలకు హాజరయ్యారు. వారిని కలవడానికి జిల్లాలోని 25 మండలాల నుంచి అన్ని శాఖల అధికారులు కలెక్టరేట్ కు వచ్చారు. కలెక్టర్, జేసీ, డిఆర్ఓలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 2026 జనవరి 1 సందర్భంగా నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంచిపెట్టి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు..

# కలెక్టర్‌ను కలిసిన తెలుగు దేశం పార్టీ నాయకులు



**నేటి సాక్షి తిరుపతి:** చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను వెదురు కుప్పం తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళితోపాటు మండల నాయకులు, ఎస్ ఆర్ పురం మండలం నాయకులు పుష్పగుచ్ఛం అందించి దుశ్యాలువ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవరాజులనాయుడు, చిత్తూరు పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి చెంగల్ రాయిరెడ్డి, సోక్రటీస్ స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్, బోమ్మయ్యపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రినాయుడు, తిరుమలయ్య పల్లి మాజీ సర్పంచ్ మొగిలయ్య, జగన్నాథం, కలెక్టర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు

# నాల్గవ తరగతి ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగులు రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు క్యారశీగుల అరుణ సభ్యులతో కలిసి వెళ్లగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు లత, రాజగౌడ్ లతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఉద్యోగులను అభినందించారు. అలాగే టీ ఎన్ జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షురాలు అరుణ తో పాటు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శ్రీను, సతీష్, రాజు, కె.భాగ్య, సృజన, రైషం, రాజు, శంకరమ్మ, రాజశేఖర్ రెడ్డి, మహేష్, మురళి, అరుణ, వసంత, గంగా రామ్, లక్ష్మి, రాజు, రాయనర్సు, స్వప్న, చెలన్, గంగా రామ్, సోమ శేఖర్, సుమన్, రాజేందర్, రషీద్ తదితరులున్నారు.

# ఆలయ ప్రసాదంలో నత్త

- **ప్రసాదంలో నత్త వచ్చిందని దీనిపై ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యమా..! నాగార్జున యాదవ్**






**నేటి సాక్షి, అన్నమయ్య :** కూటమి ప్రభుత్వంలో దేవుడికి కూడా వేధింపులు తప్పటం లేదని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవుడు, ఆలయాల మీద కూడా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సింహాచలం ఆలయ ప్రసాదంలో నత్త వచ్చిందని చెబితే నాన్ బెయిలబుల్ కేసులు పెడతారా. ఇంతకంటే నీచమైన పని ఇంకోటి ఉంటుందా అంటూ నాగార్జున యాదవ్ నిలదీశారు. "ఇలాంటి నీచ రాజకీయాలను దేవుడు కూడా క్షమించడని ఆలయాల పవిత్రతను దెబ్బ తీయవద్దని సింహాచలం అప్పన్న ఆలయ ప్రసాదంలో నత్త రావటం ఆందోళనకు గురి చేసిందని ఇదే ఆలయంలో గోడ కూలి భక్తులు మరణించారని ఇప్పుడు ప్రసాదంలో నత్త వచ్చిందని దీనిపై ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యమైన సమాధానం చెప్పి, బెదిరించారు. ఆ దంపతులు ఒక వీడియో పోస్టు చేస్తే వారిని టార్గెట్ చేశారు. ఆ జంటపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడుతనానికి ఇదే నిదర్శనమని నాగార్జున యాదవ్ విమర్శించారు. ప్రసాదంలో నత్త రావటానికి కారణాలపై విచారణ జరపకుండా భక్తులపై కేసులు పెడతారా. చివరికి దేవుడి మీద కూడా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. దీనిని దేవుడు కూడా క్షమించరు. నీచ రాజకీయాలకు దేవుడ్ని వాడుకోవద్దు. చంద్రబాబుకు దైవ భక్తి ఉంటే భక్తులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి. కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ నాగార్జున యాదవ్ డిమాండ్ చేశారు.

# రక్షించాల్సిన పాలకులే భక్షకులు



- **క్రూటమి 18 నెలల పాలనలో మహిళలకు ఏది న్యాయం..!**
- **ఇస్తానన్న ఒక హామీని నెరవేర్చని దద్దమ్మ ప్రభుత్వం.. వరుదు కళ్యాణి**

**నేటి సాక్షి, అన్నమయ్య :** ఈ ఏడాది (2025)లో కూటమి ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని మహిళలు, చిన్నారుల పాలిట చీకటి సంవత్సరంగా మారిందని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. బుధవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ రక్షించాల్సిన పాలకులే భక్షిస్తున్నారంటూ మండిపడ్డారు. విచ్చలవిడిగా మద్యం షాపులు, బెల్టు షాపులు నెలకొల్పి మహిళల జీవితాలతో ఆడుకున్నారని ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థ పనితీరు అట్టడుగుకు పడిపోయిందని 'కేంద్ర హోంశాఖ హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం మారలేదని డీజీపీ స్థాయి వ్యక్తి మాటలు వింటుంటే పోలీసు వ్యవస్థ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని విశాఖ జిల్లాలో 213 శాతం గంజాయి, డ్రగ్స్ కేసులు పెరిగాయి. నెల్లూరులో గంజాయికి వ్యతిరేకంగా పని చేస్తున్న కమ్యూనిస్టు నాయకుడు పెంచలయ్యను హత్య చేశారు. 1,450 మందిపై లైంగిక దాడులు జరిగాయి. 5 వేల మందిపై వేధింపులు జరిగాయి. ఏపీలో మహిళలకు రక్షణ లేదంటూ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహిళలకిచ్చిన ఏ హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. మూడు పార్టీలు కలిసి మూడు చెరువుల నీళ్లు తాగించారు. కూటమి పాలనలో మహిళలు, చిన్నారులు తీవ్రంగా అన్యాయానికి గురయ్యారు. ఏ వర్గానికీ ప్రభుత్వం మేలు చేయలేదు. దోపిడీలో బంగ్లాదేశ్‌కు బాబుగా, శ్రీలంకకు చెల్లిగా మార్చారు. ఆవకాయ ఫెస్టివల్‌కి డబ్బులు ఉంటాయిగానీ, ఆడబిడ్డ పథకం అమలు చేయడానికి డబ్బుల్లేవా అంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. "మహిళలంటే సామాన్య మహిళలే కాదని దేవతలను కూడా అవమానం చేశారని దుర్గమ్మ ఆలయానికి కరెంటు కట్ చేసి అవమానం చేశారని అనిత, సంధ్య, సవిత ఈ ముగ్గురికే న్యాయం జరిగిందని పేరుకే మంత్రులు, కానీ జగన్‌ని దూషించటానికే పని చేస్తున్నారని హోంమంత్రి అనిత రౌడీలకు పెరోల్ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారని సంధ్యారాణి పీఏ ఒక మహిళను వేధిస్తే తిరిగి బాధితురాలి మీదనే కేసు పెట్టించారని మంత్రి సవిత కుట్టు మిషన్ల స్కాం చేసి సంపద సృష్టించుకునే పనిలో ఉన్నారని తప్పులు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం లోనే చూస్తున్నామని సింహాచలం ప్రసాదంలో నత్త వచ్చిందని చెబితే వారిపైనే కేసులు పెట్టటం అన్యాయమని జల్సా సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో జనసేన, టీడీపీ కార్యకర్తలు అవాంఛనీయ శక్తులుగా వ్యవహరించారని జగన్, అల్లు అర్జున్‌లను కించపరిచే మాస్కులు వేసుకుని వ్యవహరించారంటూ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు..

# ప్రజల ఆకాంక్ష మేరకే మదనపల్లి జిల్లా కేంద్రం..

- **నూతన అన్నమయ్య జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆకాంక్ష..**
- **జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**నేటి సాక్షి, అన్నమయ్య:** ప్రజల ఆకాంక్ష మేరకు మదనపల్లి జిల్లా కేంద్రంగా అవతరించిందని నూతన అన్నమయ్య జిల్లా మదనపల్లి అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం శుభ ముహూర్తంలో వేద పండితుల వివిధ పూజ కార్యక్రమాల నడుమ మదనపల్లి జిల్లా కేంద్రంగా పాలన ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ప్రజల ఆకాంక్షల మేరకే నూతన అన్నమయ్య జిల్లాగా మదనపల్లి పాలన కేంద్రంగా సాగుతుందని ఈ నూతన జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని రాబోయే రోజుల్లో అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నూతన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి చేతుల మీదుగా అధికారికంగా రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమాల నడుమ ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన కలెక్టరేట్ ఆరంభానికి ముందు కలెక్టరేట్ ఆవరణలో గల స్వాతంత్ర్య సమరయోధుల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన జిల్లా కలెక్టరేట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు..

# బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న దాసరి రజని

- **రజనికి పలువురి అభినందనలు**



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** రాష్ట్ర స్థాయిలో సోషల్ సర్వీస్ చేస్తున్న విద్యారంగ ప్రముఖులకు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డులు అందజేస్తుండగా జగిత్యాలకు చెందిన ప్రిన్సిపాల్ దాసరి రజనీని అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాద్ లో సెస్ ఆడిటరియంలో గురువారం మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థపకులు దుర్గరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సినీ రచయిత, దర్శకులు, తెలుగుబుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ జ్యూరి మెంబర్ టివి అశోక్ కుమార్ చేతుల మీదుగా రజనికి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జాతీయ ఉత్తమ టీచర్ అవార్డు గ్రహీత సౌడాల వెంకట సుబ్బలక్ష్మి, అందే భూమయ్య, ఎక్కల్ దేవి శోభ, నరేష్ యాదవ్, సోడాల ప్రభాకర్ తదితరులు పాల్గొని రజనీని అభినందించారు.

**3న సావిత్రి భాయ్ పూలే అవార్డుల ప్రధానం**

సావిత్రిభాయ్ పూలే ఫౌండషన్ ఆధ్వర్యంలో జనవరి 3న రవీంద్ర భారతిలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన, సేవా కార్యక్రమాలు చేస్తున్న పలువురికి అవార్డులు ప్రధానం చేయనున్నట్లు సావిత్రి భాయ్ పూలే ఫౌండషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దాసరి రజని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ వి. హన్మంత రావు, పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మీనగ గోపి లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని రజని వివరించారు.

# జనవరి 2న భారీ ర్యాలీ..సర్కాజీ షర్ఫుద్దీన్

- **రాయచోటి జిల్లా కేంద్రం మార్పుకు వ్యతిరేకంగా**

**నేటి సాక్షి, అన్నమయ్య :** రాయచోటి జిల్లా కేంద్రాన్ని మదనపల్లికి తరలించిన కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాయచోటి ముస్లిం మైనార్టీ నాయకులు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాయచోటి జామియా మస్జిద్ గవర్నమెంట్ సర్కాజీ షర్ఫుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ జనవరి 2వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం తానా సర్కిల్ నుంచి రాయచోటి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కుల, మత, పార్టీలకతీతంగా రాయచోటి ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి. లేదా రాయచోటిని కడప జిల్లాలో కలపాలన్న రెండు డిమాండ్లలో ఏదో ఒక నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్లలో ఏదో ఒకదానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని, ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాయచోటి మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్నమయ్య జిల్లా రావడానికి ఎంతో కృషి చేశారు. ఆయనతోనే అన్నమయ్య జిల్లా సాధ్యమైంది. కానీ కూటమి ప్రభుత్వం పట్టా పంచలు చేస్తూ రాయచోటి కేంద్రాన్ని మదనపల్లికు కలపడంపై తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నామని మా డిమాండ్లను అంగీకరించి కూటమి ప్రభుత్వం తక్షణమే దిగి రావాలని మేము పొందుపరిచిన రెండు డిమాండ్లలో ఏదో ఒకదానికి కూటమి ప్రభుత్వం అంగీకరించి మా రాయచోటి వాసుల



నిర్ణయాన్ని స్వాగతించాలని రాయచోటి జామియా మస్జిద్ గవర్నమెంట్ సర్కాజీ షర్ఫుద్దీన్ కోరారు..

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నేటి సాక్షి, అన్నమయ్య :** తెలుగు రాష్ట్రాల్లో నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. గురువారం రాత్రి నుంచి తెలుగు రాష్ట్రాలు సందడిగా మారాయి. కఠిన ఆంక్షల మధ్యే యువత వేడుకలను జరుపుకుంది. ఇక నూతన సవంత్సరం సందరరేగా తెలుగు వారికి ప్రముఖులంతా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్ద రెడ్డి ద్వారకానాథ్ రెడ్డి లు ఏడాది ఆరంభమైన తరుణంలో ఉమ్మడి రాష్ట్రాల తెలుగు ప్రజలకు, మరియు ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగు వాళ్లకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 సంవత్సరంలో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. 2026లో ప్రతి ఇంటా సుఖ శాంతలు వెల్లివిరియాలని 2026 ప్రతి ఒక్కరి ఇంట్లో ఆనందం నింపాలన్నారు. ఈ ఏడాది అందరికీ ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అందించాలని, రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూరంగా లభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందరరేగా వైయస్ జగన్ రాష్ట్ర ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ కొత్త ఆశలు ఆకాంక్షలతో ఉత్సాహంగా నూతన ఆంగ్ల సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న శుభ సందరరేలో ఉమ్మడి రాష్ట్రాల, ప్రపంచ దేశాల తెలుగు ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గతాన్ని సమీక్షించుకుంటూ వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ భవిష్యత్తుకు సరైన ప్రణాళికలు రక్షించుకోవడం ద్వారానే గుణాత్మక మార్పులు సాధ్యమవుతుందని వైయస్ జగన్ పేర్కొన్నారు. ముఖ్యంగా యువత తనకంటూ స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని వృధా సంకల్పంతో సాధన అడుగులు వేయాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విష్ చేశారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరిగేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని నిండు మనస్సుతో కోరుకుంటున్నానని పెద్దిరెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు ఉల్లాసాన్ని, సంతోషాన్ని, శాంతిని, శ్రేయస్సును అందించాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ఉజ్వల భవిష్యత్తు కోసం ఎదురుచూడడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు. ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో మంచి మార్పులకు దారి తీయాలని ఆయన కోరుకున్నారు.

- **ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూరంగా లభించాలని ఏపీ మాజీ సీఎం ఆకాంక్ష..**
- **కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరిగేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షింక్ష.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**
- **ఈ 2026 సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలని, అభివృద్ధి కాంతులు విరజిల్లాలని ఆకాంక్ష.. మిథున్ రెడ్డి**
- **కొత్త సంవత్సరం మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటూన్నానని ద్వారకానాథ్ రెడ్డి వెల్లడి..**

ఈ నూతన సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో సుపరిపాలన అందించాలని విలువలు లేని అవకాశవాదుల నుంచి రాష్ట్రానికి విముక్తి కలగాలని రాజకీయాల్లో, పరిపాలనలో కొత్త ధోరణికి నూతన సంవత్సరం శ్రీకారం చుట్టాలని ఎన్నికల హామీల్లో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు కో ఇచ్చిన వాగ్దానాలకు నెరవేర్చేలా మంచి బుద్ధి ప్రసాదించాలని పెద్దిరెడ్డి కోరుకున్నారు. కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో, కొత్త అవకాశాలను అన్వేషించి లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ 2026 సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలని, అభివృద్ధి కాంతులు విరజిల్లాలని కోరుకున్నారు. ప్రజలు కొత్త సంవత్సరంలో ఆనందంగా, సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలు అభివృద్ధి పథంలో పయనించాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అభిలషించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజలకు నూతన ఏడాది సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను, సిరిసంపదలను ఇవ్వాలని ఆకాంక్షించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, నూతన సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుదామన్నారు. నూతన సంవత్సరంలో ప్రజదలందరి కలలు సాకారం కావాలని మనసూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలనుద్దేశించి ద్వారకానాథ్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లుగా నాకు అండగా ఉంటూ నాపై మీరు చూపించిన ప్రేమకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలని మీకు, మీ కుటుంబ సభ్యులకు కొత్త ఏడాదిలో ఆ దేవుడు ఆయురారోగ్యాలను, అష్ట ఐశ్వర్యాలను ప్రసాదించాలని మనసూర్తిగా కోరుకుంటున్నానని పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగువాడిని నిపుణతగల విశ్వమానవుడిగా తీర్చిదిద్దే బృహత్కార్యానికి పేదరికానికి, అసమానతలకు తావులేని నవశకానికి నాంది పలుకుదామని కొత్త సంవత్సరం మనందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటూన్నానని పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి అన్నారు..

# మహిళా సాధికారత పూలే సావిత్రిబాయి ఘనత



**నేటి సాక్షి, ధర్మారం :** మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో గురువారం కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు మండల దళిత బహుజన నాయకులు హాజరయ్యారు. అనంతరం పూలే సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా బొల్లి స్వామి మాట్లాడుతూ.. పూణే, బాంబే లోని 141 బాల బాలికల కొరకు పేద ప్రజల కొరకు దళిత బహుజనుల కొరకు విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు మహిళలు విద్యను అభ్యాసించి అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారంటే ఆ ఘనత సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా మొదటిసారి పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత ఈ దంపతులు ఇద్దరికీ చెందుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కొత్తూరు గ్రామము నుండి వార్డు సభ్యులుగా గెలుపొందిన కాంపల్లి పోచయ్య, నేరువట్ల రవిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మీపై నమ్మకంతో ఓటేసి గెలిపించిన ప్రశజలకు సేవ చెస్తు వార్డు అభి వృద్ధికి కృషి చేయాలని కోరారు. దళిత బహుజనులూ. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, విజ్ఞానం వైపు జ్ఞాన సంపార్జన కొరకు పాటు పడి జాతి అభి వృద్ధి కొరకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోడేటి రాజలింగయ్య గౌడ్, సుంచు మల్లేశం, మాజీ నీటి సంఘం చైర్మన్ చొప్పదండి మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నేరువట్ల రాజయ్య, నూనె వెంకట నరసయ్య ముదిరాజ్, మామిడిపల్లి సంతోష్, స్వామి, మామిడిపెల్లి వినయ్, నేరువాట్ల మధు, వి హెచ్ పి ఎస్ మండల నాయకులు భూక్యా తిరుపతి నాయక్, లంబడి హక్కుల పోరాట సమితినాయకులు అజ్మీర రాజ్య నాయక్, రాజేశం పాల్గొన్నారు.

# అపోలో యూనివర్సిటీలో నూతన సంవత్సర వేడుకలు



**నేటి సాక్షి తిరుపతి జనవరి1 :** అపోలో యూనివర్సిటీ, చిత్తూరులోని స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు హాజరై కేక్‌కట్‌చేసి అధ్యాపకులు, సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందరరేగా వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం అనేది కేవలం క్యాలెండర్ మారడమే కాకుండా, ప్రతి రోజు ఒక నూతన ఆరంభంగా భావించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగాలంటే మన ఆలోచనలు, పనితీరు కీలకమని పేర్కొన్నారు. తక్కువ సమయంలోనే అపోలో యూనివర్సిటీ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని, ముఖ్యంగా బోధన, పరిశోధన, వినూత్న ఆలోచనల రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి ఒక కుటుంబంలా పనిచేస్తే యూనివర్సిటీ వాతావరణం మరింత సృజనాత్మకంగా మారుతుందని పేర్కొంటూ, వర్క్‌ప్లేస్‌ను ఒక మాతృభూమిలా భావించి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. రిజిస్ట్రార్ ప్రొ. ఎం. పోతరాజు మాట్లాడుతూ, 2025 సంవత్సరం అపోలో యూనివర్సిటీకి గణనీయమైన ప్రగతిని తీసుకొచ్చిందని తెలిపారు. గత సంవత్సరం జరిగిన కాన్వొకేషన్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా పూర్తవడం యూనివర్సిటీ అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనమన్నారు. అదేవిధంగా, యూనివర్సిటీకి ఐఎస్ఒ సర్టిఫికేషన్ లభించడమే కాకుండా, న్యాక్ గుర్తింపు దిశగా చర్యలు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. పరిశోధన (రిసెర్చ్) యూనివర్సిటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, అధ్యాపకులు, విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు యూనివర్సిటీ వృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. సేతురామ సుబ్బయ్య, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొ. కె. భాస్కర్‌రెడ్డి, విభాగాధిపతులు డా. సుచరిత, డా. సత్యనారాయణ, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- **"ప్రతి రోజూ నూతన ఆరంభమే" వీసీ డా. హెచ్. వినోద్ భట్**

## నిరుపేదలకు చీరల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట,జనవరి 1:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో గురువారం నాడు క్రైస్తవ మతస్థుల ఆధ్వర్యంలో పండగ ను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేదలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మరికల్ గ్రామస్తులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ సర్పంచ్ గుప చెన్నయ్య, చర్చి పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## శ్రీవారి సేవలో చిత్తూరు ఎంపీ



**నేటి సాక్షి తిరుపతి:** 2026 ఆంగ్ల సంవత్సరాది నేపథ్యంలో గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి విఐపి బిగినింగ్ బ్రేక్ లో దర్శించి, మొక్కలు చెల్లించుకున్నారు. 2026 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతా మంచి జరగాలని, సకాలంలో వర్షాలు కురిసి, పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు చెప్పారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు .

## తమ వంతు సహకారం అందిస్తామని సూచన



**నేటి సాక్షి, అన్నమయ్య:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పడిన మదనపల్లి కలెక్టర్ నిశాంత్ కుమార్ ను గురువారం మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛ మందించి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మదనపల్లె అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాల అభివృద్ధి బాటలో నడపాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కోరారు. మదనపల్లి అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని నిసార్ అహ్మద్ పేర్కొన్నారు..

## గులాబీ కండువా కప్పుకున్న ముఖ్య నాయకులు

**పార్టీలోకి ఆహ్వానించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే**



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ BRS పార్టీ విధి విధానాలు, ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్యకర్తలపై చూపుతున్న అభిమానం, ఆప్యాయతకు ఆకర్షితులై ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన MIM పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ సల్మాన్ ఖాన్, మహ్మద్ ఆఫ్జల్, షేక్ నసిర్‌లు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి తమ నివాసంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, నిస్సార్, ఎత శ్యామ్, రవి, బలరాం నాయక్, జావేద్, అహ్మద్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి జనవరి 1:** స్కూటర్ను కారు ఢీకొనడంతో వృద్ధుడు అక్కడికక్కడే మరణించిన సంఘటన చౌడేపల్లి మండలంలో గురువారం చోటుచేసుకుంది మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోట కి చెందిన కుమ్మరి వెంకటరమణ తన సొంత పనుల నిమిత్తం దాదేపల్లికి టూ వీలర్ పై బయలుదేరాడు గ్రామంలోనే మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు కొనడంతో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందాడు పురుషుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు

# వైష్ణవి మాత ఆలయంలో త్రయోదశి పూజలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి జనవరి 1:** చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో నూతన సంవత్సరం త్రయోదశి సందర్భంగా అమ్మవారికి ఉదయమే ఆలయ అర్చకురాలు పంచామృత అభిషేకం చేసి రంగురంగు పూలతో అమ్మవారిని అలంకరించారు పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఈ రోజు ఉభయ దారులుగా బండ్ల పల్లెకు చెందిన కృష్ణారెడ్డి సుమిత్రలు వ్యవహరించారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# సర్పంచుల వేతనాలు పెంచాలి

**నూతన సర్పంచుల పేట జిల్లాలో చర్చలు**

**నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్**




**నేటి సాక్షి,నారాయణపేట, జనవరి 1:** గత లో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల వేతనాలు ఒక్కొక్కరికి రూ,5000 రూపాయలు ఇచ్చేవారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నూతన సర్పంచుల విధులను నిధులను బడ్జెట్లను అర్థం చేసుకొని మన తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కనీసం రూ 20 వేల వరకు గౌరవ వేతం పెంచే నిర్ణయం తీసుకోవాలని నూతనంగా ఎన్నికైన సర్పంచులు చర్చించుకుంటున్నారు.నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం పనిమీద గ్రామ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి అప్పులు చేయవలసిన పరిస్థితి నెలకొన్నదని సర్పంచులు అంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు సక్రమంగా అందలేదని పరిస్థితి ఏర్పడిందని చర్చించుకుంటున్నారు. నిత్యవసరాల పెరుగుదలకు సర్పంచుల వేతనాలు పెంచాల్సిన బాధ్యత ఎంతో అవసరమని ఇక్కడి మేధావులు అంటున్నారు. నారాయణపేట జిల్లాలోని ఎమ్మెల్యేలు మంత్రులు స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి కి తీర్మానం చేసి సహకరించాలని నారాయణపేట జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వైసీపీ శ్రేణులతో సందడి చేసిన ఎర్రాతివారిపల్లె..

- పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన వైసీపీ శ్రేణుల



**నేటి సాక్షి అన్నమయ్య:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి లకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు గురువారం మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ సదుం మండల కేంద్రమైన ఎర్రాతివారి పల్లి కు వెళ్లారు. గ్రామానికి చేరుకున్న నిస్సార్ అహ్మద్ పెద్దిరెడ్డి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువలు కప్పి పూల బొకే అందించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కోటి మాలై అయ్యప్ప స్వామి వారి ఆలయానికి చేరుకొని పెద్దిరెడ్డి కుటుంబీకులు తలపెట్టిన వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వచనం స్వీకరించి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. దర్శనానంతరం పెద్దిరెడ్డి కుటుంబాన్ని కలిసేందుకు విచ్చేసిన చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, పీలేరు మాజీ చింతల రామచంద్రారెడ్డి, వైసీపీ యువ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి లను కలిసి పుష్పగుచ్చమందించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కొద్దిసేపు ముచ్చటించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున వివిధ వాహనాల్లో ఎర్రాతివారిపల్లి గ్రామానికి తరలొచ్చి తమ ఆరాధ్యమైన పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మదనపల్లి నుంచి మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కరిముల్లా, మాజీ ఇరిగేషన్ డైరెక్టర్ దండాల రవి చంద్రారెడ్డి, భీమగానిపల్లి సర్పంచ్ నాగిరెడ్డి,

# నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్పీ డాక్టర్ వినీత్




**నేటి సాక్షి, నారాయణపేట,:** నూతన సంవత్సరం-2026 సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి నూతన సంవత్సరం వేడుకలను కేకు కోసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నారాయణపేట పోలీసుశాఖ లో ఎన్నో అనుభవాలతో అనుభూతులతో తీపి, చేదు గుర్తులతో 2025వ సంవత్సరం గడిచిపోయింది. ఈ సంవత్సరం అనేది కేవలం తేదీ లో మార్పు మాత్రమే కాదు. అది ఎన్నో అనుభవాలను అనుభూతులతో కూడిన జ్ఞాపకం. జిల్లా పోలీసు నూతన సంవత్సర వేల కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని తద్వారా తెలంగాణ పోలీస్ కు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గత సంవత్సరం జరిగిన అనుభవాలను నెమరు వేసుకుంటూ అందులో పాఠాలు నేర్చుకుని, పనితీరు మెరుగుపరుచుకుని అద్భుతమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గత సంవత్సరం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినందుకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డిఎస్పీ ఎన్ లింగయ్య,సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, సైదులు,ఆఐలు లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు, డీపీవో సూపర్డంట్ శంకర్ లాల్, స్టాఫ్, ఎస్ బీ స్టాఫ్, డీసీర్బ్ స్టాఫ్, ఆర్మూడ్ రిజర్వు పోలీసులు, ఐటీ కోర్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ, వైసీపీ మధ్య పరస్పర దాడులు

- యల్లనూరు లో తీవ్ర ఉద్రిక్తత.. జడ్పీటీసీ సహ నలుగురికి తీవ్ర గాయాలు..
- ప్రశాంతంగా ఉన్న గ్రామంలో మళ్లీ గొడవలు అలజడి..



**నేటి సాక్షి, అన్నమయ్య:** అనంతపురం జిల్లా లోని సింగనమల నియోజకవర్గ పరిధిలోని యల్లనూరు లో జనవరి ఒకటో తేదీన నూతన సంవత్సర వేళ స్థానిక మండల కేంద్రంలో పాత కక్షలు మళ్ళీ భగ్గుమన్నాయి. స్థానిక మండల కేంద్రంలో వైసీపీ, టీడీపీ మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో కేక్ కటింగ్ లో ఇరు పార్టీల మధ్య ఘర్షణ జరిగింది. గతం నుండి దాసరి కుటుంబానికి దొడ్లో కుటుంబాల మధ్య పెద్ద వార్ జరుగుతుంది. అయితే ఈ ఘర్షణ కాస్త వైసీపీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బోగతి విజయ్ ప్రతాప్ రెడ్డికి చుట్టుకుంది. దాసరి కుటుంబంలోని సంతోష్ కుమార్ ను దొడ్లో కుటుంబ సభ్యులు చుట్టుముట్టి కొడుతున్నారని తెలుసుకున్న బోగతి విజయ్ ప్రతాప్ రెడ్డి పోలీసులకు సమాచారం చేరవేశాడు. అయినా పోలీసులు మౌనంగా ఉన్నారని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ప్రతాప్ రెడ్డి ధర్నా దిగాడు. అప్పటికే ముందస్తు ప్రణాళిక చేసుకున్న టిడిపి వర్గం కర్రలతో దాడికి దిగడం తో ఇరు వర్గాలు రాళ్లు కర్ర లతో దాడి చేసుకున్నాయి. దాడిలో ఇరు వర్గాలకు గాయాలయ్యాయి. ఈ దాడుల్లో వైసీపీ జెడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి సహా నలుగురికి తీవ్ర గాయాలు గాయాలయ్యాయి.

## టీడీపీ నేతల దాడికి నిరసనగా వైసీపీ ధర్నా..

అయితే టీడీపీ శ్రేణుల దాడికి నిరసనగా వైసీపీ నేతల ధర్నాకు దిగారు. ఈ సమయంలోనూ రెండు వర్గాలు దాడులు చేసుకున్నాయి. దీంతో గాయాలతోనే యల్లనూరు పీఎస్ వద్ద జెడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి, వైసీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. తమపై దాడి చేసిన టీడీపీ శ్రేణులపై కేసులు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. దీంతో ఫిర్యాదును స్వీకరించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మరోసారి ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు..

## భయాందోళన లో ప్రజలు..

గత ప్యాక్షన్ మళ్ళీ పునరావృతమయ్యే ప్రమాదం ఉందనే భయం ప్రజలను వెంటాడినట్లవుతుంది. గత ఘర్షణల వల్ల స్థానిక కేంద్రంలో శుభకార్యాలు అంతంత మాత్రమే, ఇప్పుడిప్పుడు కొంత ప్రశాంత జీవనానికి అలవాటు పడుతున్న నేపథ్యంలో తిరిగి అలాంటి సంఘటనలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నారు. జిల్లా ఎస్పీ దీని పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

- సిబ్బంది అంతా ఒక కుటుంబంలా బాధ్యతతో పనిచేయాలి :
- జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్



**నేటి సాక్షి,కొమురం భీమ్ ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సరం-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ ఐపీఎస్ గారు పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నూతన సంవత్సరంలో ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలు మరియు సిరిసంపదలతో ఉండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల పట్ల జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించడమే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు ప్రజల ఆశలు, అంచనాలను అందుకునే విధంగా మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. విధి నిర్వహణలో సమిష్టి కృషితో, ఐక్యతతో పని చేయాలని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాదిలో కూడా సమిష్టి బాధ్యత, అంకితభావంతో ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తూ జిల్లా ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సిబ్బందిని కోరారు. క్రమశిక్షణ, నిబద్ధత, పరస్పర సహకారంతో విధులు నిర్వర్తిస్తే పోలీస్‌శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ శ్రీ వాహీదుద్దీన్ గారు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, అన్ని పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక బృందాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు టీవీ బహుకరణ

**నేటి సాక్షి - జగిత్యాల:** కొండాపూర్ ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో జరుగుతున్న వినూత్న కార్యక్రమాలను చూసి ఆనందంతో పిల్లలకు డిజిటల్ విధానంలో బోధన అందించాలనే లక్ష్యంతో 43 ఇంచ్ వన్ ప్లస్ టీవీని లయన్స్ క్లబ్ మేంబర్ అయినటువంటి శ్రీ గుండేటి మురళి విజయ అందించడం జరిగింది.

**జగిత్యాల జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ మాట్లాడుతూ**

విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించడం ద్వారా వాళ్లు పోటీ ప్రపంచంలో ముందుంటారని తెలపడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి యాగండ్ల సంజన శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ శ్రీమతి అనుమల లక్ష్మి శంకర్, లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ గుండేటి గంగాధర్,కోశాధికారి సామల శ్రీహరి,డీసీఎంసీ.వినోద్ మరియు కొండాపూర్ లయన్స్ క్లబ్ సభ్యులు గుండేటి కమలాకర్, అను మల్ల ప్రశాంత్, మరిపెల్లి శీను, గుండేటి రవి ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణుగోపాల్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు రోజా రాణి, వెంకటేష్, నరేంద్ర, పాఠశాల శ్రేయోభిలాషి చంద్ర శేఖర్,గవిద్యార్థులు,గ్రామస్తులు పాఠశాల శ్రేయోభిలాషులు



పాల్గొన్నారు.అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల శ్రేయోభిలాషి చంద్రశేఖర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు దాత అయినటువంటి వడ్లగట్ట శంకర్ గారిని మరియు గుండేటి మురళి విజయ ని, మరియు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ అయినటువంటి శ్రీమతి యాగండ్ల సంజన శ్రీనివాస్ ను శ్రీమతి అనుమల్ల లక్ష్మి శంకర్ ని పాఠశాల తరఫున చిరు సత్కారం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీమతి సంజన శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తను ఎల్లవేళలా కృషి చేస్తానని పాఠశాలకు ఏ అవసరం ఉన్న ఖచ్చితంగా నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఎంపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



- క్యూ కట్టిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తెలుగు తమ్ముళ్లు

**నేటి సాక్షి తిరుపతి:** చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో చిత్తూరు ఎంపీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున చిత్తూరు నగరం, లక్ష్మీ నగర్ కాలనీలోని ఎంపీ కార్యాలయానికి క్యూ కట్టారు.తమ అభిమాన నాయకుడు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాదపూర్వకంగా కలిసి న్యూ ఇయర్ విషెస్ తెలియజేశారు. చిత్తూరు ఎంపీ కార్యాలయానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, సాదరంగా ఆహ్వానించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రతిగా అందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

**ముఖ్యంగా...**

చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,మాజీ ఎమ్మెల్యే మనోహర్, కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ పాలకమండలి అధ్యక్షులు మణి నాయుడు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, టిడిపి చిత్తూరు పార్లమెంటు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేతలు చంద్రప్రకాష్, కాజూరు బాలాజీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రాజేష్, యాదవ సాధికారత సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, కూటమి నాయకులు వెంకటేష్ యాదవ్, రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, తిరుమల, అలాగే టిడిపి, బిజేపి,జనసేన,ప్రజా సంఘాల నాయకులు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రజలు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును పూల మాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# ముత్యంరెడ్డి ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యం

- తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి నేటి




**సాక్షి తొగుట జనవరి 01:** తుక్కాపూర్ లో స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80 వ జన్మదిన వేడుకలు మాజీ మంత్రి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా పనిచేస్తామని తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి స్పష్టం చేశారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్వర్గీయ ముత్యంరెడ్డి 80 వ జన్మదిన వేడుకలను తుకాపూర్ స్మృతి వనంలో ముత్యం రెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి, దుబ్బాక నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి లతో కలిసి చెరుకు విజయ్ రెడ్డి ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పూర్వ దొమ్మాట, ప్రస్తుత దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి వల్లే సాధ్యమైందని, మారుమూల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముత్యంరెడ్డి చేసిన సేవలు నేటికి సజీవంగా ఉన్నాయని, గ్రామీణ రోడ్లు, మార్కెట్ యార్డులు, మహిళా సంఘాల భవనాలు, మోడల్ స్కూళ్లు, గోదాములు, సబ్ స్టేషన్లు, దుబ్బాక బస్ డిపో వంటి ఎన్నో రకాల వసతులను ప్రజలకు దగ్గరచేసి అభివృద్ధికి మారుపేరులా ముత్యంరెడ్డి నిలిచారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ముత్యంరెడ్డి తనయుడు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు మంజూరు చేయించి తండ్రి ఆశయాల సాధన కోసం అడుగులు వేస్తున్నారని, గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, డ్రైనేజీలు, పాఠశాల కాంపౌండ్ వాల్లు, నీటి వసతి సౌకర్యాలు, పాఠశాల అదనపు తరగతి గదులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముత్యం ఆశయాలు నెరవేరుస్తున్నారని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయించుకొని దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముత్యంరెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి మాట్లాడుతూ ముత్యంరెడ్డి ఆశయాల సాధనకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైనికులుగా కష్టపడి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి సహకారం అందించాలని, కార్యకర్తల సహకారంతో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందుంచుతారని, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి సహకారం అందించాలని కోరారు. అంతకుముందు స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి జన్మదినం సందర్భంగా తొగుట మండలంలోని రాంపూర్ చౌరస్తా, మెట్టు చౌరస్తా, లలో ముత్యంరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, సర్పంచులు తొగుట, లింగాపూర్, లింగంపేట, రాంపూర్, తుక్కాపూర్, కాన్గల్, ఎల్లారెడ్డిపేట, శోభా కొండల్ రెడ్డి, గాంధారి లత నరేందర్ రెడ్డి, గొడుగు, జయమ్మ నర్సింలు, చిక్కుడు కళావతి స్వామి, లాచోళ్ల రవీందర్, పిట్ల సత్తయ్య, రాంపూర్ రమేష్, నాయకులు, ఎన్నం భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, చిలివేరి రాంరెడ్డి, కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉప్పలయ్య, రామస్వామి, చిక్కుడు స్వామి, సోంపేట ప్రసాద్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్లు,ఉపసర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. తుక్కాపూర్ గ్రామ మహిళలకు చీరల పంపిణీ మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80 వ జయంతి సందర్భంగా తన స్వగ్రామం తుక్కాపూర్ గ్రామ మహిళలకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సుమారు 250 మందికి ముత్యం రెడ్డి సతీమణి చెరుకు విజయలక్ష్మి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధికి తన సహకారం సంపూర్ణంగా ఉంటుందని, గ్రామంలో ఎలాంటి ఇబ్బందుకు ఉన్నా ప్రభుత్వ సహకారంతో సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు కలిసి కట్టుగా ఉండి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ ల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

# మరకత శివాలయాన్ని దర్శించుకున్న భక్తులు



**నేటి సాక్షి:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దపు శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో నూతన సంవత్సరం వేళ గురువారం సుమారు 25 వేల మంది భక్తులు హాజరై, క్యూలైన్లో నిల్చుని, స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు పూర్తిగా అభిషేకాలు రద్దు చేశారు. ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్, వీరేష్ లు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. న్యూ ఇయర్ రోజున ఆలయాలను దర్శిస్తే అన్ని శుభాలు జరుగుతాయని, భక్తులు నమ్మకం అని ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్ తెలియజేశారు. దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టిందని భక్తులు మీడియాతో చెప్పారు. ఏ అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐలు శ్రీనివాస్ గౌడ్, వీరబాబు గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు సురేష్, సంతోష్ రెడ్డి, శ్రీశైలం, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు జనార్ధన్, హనుమంతు తదితరులు ఉన్నారు.



# రైతులకు యూరియా కార్డులు

**తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ రెడ్డి**

**నేటి సాక్షి తొగుట జనవరి 01:** గురువారం రోజున తొగుట రైతు వేదికలో రైతు లకు యూరియా కార్డులు తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్ ) ,మరియు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ఆద్వర్యంలో పంపిణి చేయుట జరిగింది .ఈ యూరియా కార్డుల పంపిణి వల్ల యూరియా పంపిణి లో దళారుల నిర్మూలన మరియు పంట సాగు చేసిన రైతులకు మాత్రమే యూరియా అందుతుందని తెలిపారు .ఈ యూరియా కార్డులు అన్ని గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో పంపిణి చేయుట జరుగుతుందని తెలిపారు.ఈ యూరియా కార్డులు తీసుకొని ఆధార్ కార్డు మరియు పట్టా దార్ పాస్ బుక్ లతో యూరియా విక్రయ కేంద్రాలలో సంప్రదించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారి ,విస్తరణ అధికారులు ,రైతులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే చేయడమే ముఖ్య ఉద్దేశం



**పాత గుంట ముని కృష్ణారెడ్డి**

**నేటి సాక్షి తిరుపతి :** మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె వైఎస్ఆర్సిపి గంగాధర నెల్లూరు నియోజకవర్గం సమన్వయకర్త కె కృపాలక్ష్మిని ఎమ్మెల్యే చేయడమే మన అందరి లక్ష్యమని మండల వైస్ ఎంపీపీ విజయ భర్త మాజీ సింగల్ విండో డైరెక్టర్ పాతగుంట ముని కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గురువారం పుత్తూరు లో తన క్యాంపు కార్యాలయంలో కృపా లక్ష్మిని కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృపాలక్ష్మిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. వర్గ విభేదాలను పక్కనపెట్టి గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో పనిచేసి పార్టీని గెలిపించుకుని నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు పోటెత్తిన భక్తులు



**రంగారెడ్డి జిల్లా నేటి సాక్షి ప్రతినిధి జనవరి 2 :** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మోకిలా గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ దేవాలయం కు జనవరి ఒకటవ తేదీ గురువారం నాడు ఉదయం 5 గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు మోకిల గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉన్నందున మోకిలా చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు విల్లా అపార్ట్మెంట్లో ఉన్న వారు చాలామంది ఇతర రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వచ్చినవారు మోకిలా కొండకల్ ఏరియాలో నివాసముంటున్న వారు కూడా శ్రీ లక్ష్మీనరసింహస్వామి గురించి తెలుసుకొని స్వామి వారి దర్శనం కోసం పెద్ద ఎత్తున రావడం జరుగుతుంది స్వామివారిని దర్శించుకున్న వారికి కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయి ఇట్టి కోరికలను లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహంతో అనుకున్న పనులు జరుగుతున్నాయని భక్తులు చెప్తున్నారు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల సౌకర్యాలను అందిస్తున్నారు లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఉండడం వలన మోకిలా గ్రామానికి మంచి పేరు రావడం గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నేటి సాక్షి తొగుట జనవరి.01:**మెదక్ ఎంపీ రఘునందన్ రావు హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు యాదవ్, చందాపూర్ ఉప సర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్ తో కలిసి ఎంపీ రఘునందన్ రావు గారిని తొగుట మండల అభివృద్ధి ఇతర పనుల గురించి మెదక్ ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి గౌరవ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు సానుకూలంగా స్పందించారు పార్లమెంట్ సభ్యునికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జర్నలిస్ట్ చందా రాజు, బిజెపి చందాపూర్ ఉపాధ్యక్షుడు నర్సెట్టి విజయ్ కుమార్ ఉన్నారు.

# అభివృద్ధికి బాటలు వేయాలి




**నేటి సాక్షి, అన్నమయ్య:** ఆంగ్ల నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని మదనపల్లి జిల్లా కేంద్రంగా పాలన ప్రారంభించిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను గురువారం రాజంపేట పార్లమెంట్ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్ ఆయన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమందించి దుశ్శాలువను కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ నిశాంత్ కుమార్ ఎంతో సమర్ధవంతమైన ఐఏఎస్ అధికారి అని నూతన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మదనపల్లి జిల్లా కేంద్రంగా పాలన ప్రారంభం కావడంతో తంబళ్లపల్లి, మదనపల్లి, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయన్నారు. నూతన జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురబలకోట మండల నాయకులు శివారెడ్డి, శంకర్ రెడ్డి, బొగ్గు భాస్కర్, లక్ష్మీ నరసయ్య, రమణ, రాజోల వెంకటేష్, ఎం.వి నాయుడు మరియు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల :** రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ నెల 01 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవీఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్, ఏ ఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి పూజలు



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ :** వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.

## ఏర్పాట్ల పరిశీలన

సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలిన డకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాల పేరు కనుమరుగు

- ఇకపై గ్రామ సచివాలయం కాదు. స్వర్ణ వార్డు గా మార్పు..
- అప్పటి ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలకు సేవలందించేందుకు తీసుకొచ్చిందే సచివాలయ వ్యవస్థ..!రామచంద్రారెడ్డి




**నేటి సాక్షి, అన్నమయ్య :** గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయ పుత్రికగా పేరొందిన వాలంటరీ, గ్రామ సచివాలయాలు రాష్ట్ర ప్రజలకు ఎంత సేవ అందించాయో అందరికీ తెలిసిందే. నెల నెల పెన్షన్ ఇలా వద్దకు పంపిణీ చేసింది వాలంటరీ వ్యవస్థ. ప్రజలకు ఏవైనా పథకాలు కావాలంటే అందించింది సచివాలయ వ్యవస్థ. ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు గడపగడపకు వెళ్లి వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని నెలకు పదివేలు అందిస్తామని మాటిచ్చారు. అప్పటి ప్రభుత్వంలో అన్ని వాలంటరీ వ్యవస్థ కను సైగలోనే నడిచిందని కొందరు టీడీపీ నేతలు వాదించారు. అయినా కూడా కూటమి నేతలు ఒకరిపై ఒకరు వాలంటరీ వ్యవస్థ పై ప్రేమ, కరుణ చూపించారు. తీరా అధికారంలోకి వచ్చాక వాలంటరీ వ్యవస్థ కనుమరుగైంది. అసలు వాలంటరీ వ్యవస్థ పేరు తలిచే నాధుడే లేకుండా పోయారు. కొద్దో గొప్పో సచివాలయ వ్యవస్థ ద్వారా పనులు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపకుండా సచివాలయ వ్యవస్థను కొనసాగిస్తూ వస్తున్నారు. అప్పటి గ్రామ సచివాలయ పేరును కూటమి ప్రభుత్వం మారుస్తూ స్వర్ణ వార్డు గా నామకరణం చేసింది. ఈ మేరకు వార్డు సచివాలయాల పేరును స్వర్ణ వార్డులుగా మార్చే ప్రతిపాదనకు కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ మార్పు ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన, మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని టీడీపీ నేతలు అంటున్నారు. ఈ పేరు మార్పుకు సంబంధించి ప్రభుత్వం తాజాగా అధికారికంగా గెజిట్‌ను కూడా విడుదల చేసింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ దీనికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. ఈ తాజా మార్పుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పట్టణ ప్రాంతాల్లోని సచివాలయాల బోర్డులు, అధికారిక రికార్డుల్లో ఇకపై 'స్వర్ణ వార్డు' అనే పేరు అమల్లోకి రానుంది. పాలనలో సంస్కరణలు తీసుకొస్తూ, ప్రజలకు చేరువయ్యే క్రమంలో ప్రభుత్వం ఈ కీలక అడుగు వేసిందని రాబోయే రోజుల్లో మరింత చేరువయ్యేలా వేస్తుందని టీడీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు..

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

- మోహిత్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తిలి



**నేటి సాక్షి తిరుపతి జనవరి 1:**చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇంటి వద్ద పార్టీ నేతలు, కార్యకర్తల సందడి నెలకొంది. తమ ఆత్మీయనేతకు శుభాకాంక్షలు తెలపడానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి,ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. పుష్పగుచ్చాలు, శాలువలతో పాటు గజమాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే వైఎస్ఆర్‌సీపీరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని కూడా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం కలసి రావాలని, అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు రావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. ఎవ్వరు ఎన్ని బాధలు పెట్టినా చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని గురువారం తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. అందరితో అభిమానంగా పలుకరించి యోగక్షేమాలు అడగి తెలుసుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారందరి జీవితాల్లో కొత్త సంవత్సరం సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం అందరికీ స్వీట్లు, స్నాక్స్‌ను స్వయంగా అందించారు.

# పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులను సాధించాలి



- తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలి....
- పేట జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్.....

**నేటి సాక్షి,నారాయణపేట, జనవరి1:** పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించి జిల్లాకు ,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నారాయణపేట జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థినుల విద్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సిబ్బంది అదనపు కలెక్టర్కు ఘనంగా స్వాగతం పలికి పాఠశాల వివరాలు తెలియజేశారు. పాఠశాలలో పదవ తరగతిలో 75 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ యాదమ్మ తెలిపారు. అలాగే కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో 43 మంది పదవ తరగతి చదువుతున్నారని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. పదవ తరగతిలో జిల్లా ఉత్తమ ర్యాంక్ సాధించేలా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు కష్టపడాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కేజీబీవీ లలో 250 ప్యాడ్స్ 250 బుక్స్, పెన్ ,పెన్సిల్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్, తాసిల్దారులు, టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గజ్జ పూజ వేడుకలు

- దుర్గ సముద్రం జగనన్న కాలనీలో వేడుకగా గంగమ్మ పూజలు

**నేటి సాక్షి తిరుపతి:** వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా దుర్గ సముద్రం జగనన్న కాలనీలో వెలసిన గుండాల గంగమ్మ ఆలయంలో గురువారం వేడుకగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువు అనిల్ సారధ్యంలో కోలాటాలు శిక్షణ పొందిన కోలాటం కళాకారులు గజ్జ పూజ వేడుకలు అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ సేవకులు, యాదవులు సారధ్యంలో కామసాని నరసింహారెడ్డి, రత్నమ్మ దంపతులు అత్యంత వైభవంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు శ్రీరామ స్వామి వివిధ రకాల పూష్పాలతో అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేక నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక భజనలు, కోలాటాలు ప్రేక్షకులను అలరించారు కామసానిరెడ్డి దంపతులకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా కోలాటాలు చెక్కభజనలో ప్రజలు భక్తులు భక్తి తన్మైతంతో మునిగితేలారు. ఈ సందర్భంగా పల్లపుష్పాలతో విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు.



ఈ కార్యక్రమంలో తిరువానూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ మౌనిక ముని శేఖర్, ప్రముఖ నంది అవార్డు గ్రహీత చక్రధర్ సిద్ధాంత్ ,గాజుల రవి ప్రసాద్,పత్తి మోహన్ బాబు, బాబురాయలు,స్థానిక ప్రజలు భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇల్లు లేని మహిళకు ఇల్లు నిర్మాణం





**నేటి సాక్షి:** మహాలింగాపురం గ్రామ సర్పంచ్ మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి తన మానవత్వం, సేవాభావానికి మరోసారి నిదర్శనంగా నిలిచారు. గ్రామానికి చెందిన కోనాపురం వెంకటమ్మ గత పదేళ్లకు పైగా స్వంత నివాసం లేకుండా నిరాశ్రయ స్థితిలో జీవనం సాగిస్తున్నారు. ఆమె కష్టాలను గమనించిన సర్పంచ్, ఆమెకు స్వంత గృహం ఉండాలనే ఉద్దేశంతో తన వ్యక్తిగత చొరవతో కొత్త ఇల్లు నిర్మించాలని నిర్ణయించారు. ఆ సంకల్పానికి అనుగుణంగా నిర్మాణ పనులు పూర్తి చేసి, గురువారం ఆ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆశీస్సులు అందజేశారు. నిరాశ్రయురాలైన వెంకటమ్మకి స్వంత నివాసం కల్పించిన ఈ సేవా కార్యక్రమం అందరి హృదయాలను తాకింది. సామాజిక బాధ్యతతో, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న నూతన సర్పంచ్ మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి ఈ మంచి కార్యానికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, వాటికి పరిష్కారం చూపుతున్న ఆయన సేవా దృక్పథం భవిష్యత్తులో మరెన్నో మంచి పనులకు దారి తీస్తుందని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా టైగర్ శ్రీనన్న బర్త్ డే

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** నుస్తులాపూర్ మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్, పర్లపల్లి గ్రామాల్లో అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఇందిరానగర్లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అంతకుముందు నుస్తులాపూర్ లో తన సొంత ఖర్చు రూ. 2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్లను వెడల్పు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని తెలిపారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గుంటి లావణ్య మల్లేశం, నీలం చంద్రారెడ్డి, మక్తపల్లి ఉపసర్పంచ్ పెంట చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ఎల్ గౌడ్, మేడి అంజయ్య, గుంటి మధు, తమ్మనవేని రాజు యాదవ్, మహమ్మద్ నిస్సార్, రొడ్డ అనిల్, రాజేంద్రప్రసాద్,




రమేష్ యాదవ్, తమ్మనవేని శ్రీను యాదవ్, అన్వర్, పోతు మహేష్, కొమ్ము కుమార్, కొయ్యడ రాములు, కెమెరా బాబు, బూడిద శ్రీనివాస్, పార్నంది శ్రీనివాస్, పార్నంది జగదీష్, వేముల సంపత్, తుమ్మల రమేష్, మాచర్ల అనిల్, మాచర్ల శ్రీనివాస్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్పైకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నేటి సాక్షి 02 పాములపాడు:** పాములపాడు ఎస్పై-పి.తిరుపాలు కు మాల మహానాడు జాతీయ రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రహం పాములపాడు టీడీపీ సీనియర్ నాయకుడు కలబండి బాలస్వామి , సోషల్ మీడియా ప్రతినిధి కలబండి.నాగరాజు, కలబండి రఘు, రాజేష్, తిలక్ కలిసి స్వీట్లు, పండ్లు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు జాతీయ రాయలసీమ అధ్యక్షుడు నల్లమల అబ్రాహాము, కలబండి నాగరాజు, సోషల్ మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 లో, భవిష్యత్తులో ఎస్పై- పి.తిరుపాలు పర్యవేక్షణలో మండల ప్రజలందరూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, వర్గ బేధాలకు పోకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా రాజకీయాలకు అతీతంగా, కుల మతాల అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వంతో, సుఖ సంతోషాలతో అందరూ కలిసిమెలిసి జీవించాలని అందులో మేమందరం కూడా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ రాష్ట్ర ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అథ్లెటిక్స్ లో మైనారిటీ కళాశాల విద్యార్థుల విజయకేతనం



నేటి సాక్షి - జగిత్యాల టౌన్: తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగినటువంటి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో, జగిత్యాల బాలుర జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కోకో గేమ్ లో ద్వితీయ స్థానం, అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో ఎన్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్, నీలం విష్ణువర్ధన్ బ్రాంజ్ మెడల్, ఎం.డి షాబిర్ గోల్డ్ మెడల్, కే.సాయి తేజ గోల్డ్ మెడల్, 4ది400 మీటర్లు గోల్డ్ మెడల్స్,4ది100 మీటర్స్ రిలే లో గోల్డ్ మెడల్స్,లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్,త్రీ కిలోమీటర్స్ రన్నింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగింది. దీనికి కళాశాల ప్రిన్సిపల్ ఎన్. మహేందర్ ఫిజికల్ డైరెక్టర్ అంజయ్యను మరియు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.కళాశాల ఉపన్యాసక బృందం కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్,నవీన్ కుమార్, నిజాముద్దీన్, తిరుపతి, జగన్ మహేష్, జ్యోతి, కళ్యాణి, సరిత, ఇమ్రాన్, అపర్ణ,విజయ్ అభినందించారు.

# గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

హాజరైన మరికల్ గ్రామ సర్పంచ్ గుప చెన్నయ్య....



**నేటి సాక్షి,నారాయణపేట జనవరి1:** నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామం లో ఉచిత నట్టల నివారణ మందులు గొర్రెలు, మేకలకు మరికల్ గ్రామ సర్పంచ్ గుప చెన్నప్ప ఆధ్వర్యంలో గురువారం వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. జాదవ్ మహాదేవ్ పశువైద్యుడు మరియు సిబ్బంది వాసుదేవుడు జూనియర్ వెటేరినరీ అధికారి, కుర్వ నర్సిములు వెటెరినరీ అసిస్టెంట్ మరియు కుళర్నర్లి శ్రీకాంత్ ఆఫీస్ సుభోర్డినేట్ మరియు గోపాలమిత్ర శ్రీనివాస్ గౌడ్ , గొర్రెల కాపారులు గ్రామపెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ ఈరోజు ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీని వారి నివాసంలో కొంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బీసీసంక్షేమ సంఘ అధ్యక్షులు రమేశ్ రూపనార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, భగవంతుడి చిత్రపటాన్ని బహుకరించారు.వీరితో పాటు ఆసిఫాబాద్ మాజీ సర్పంచ్ శ్రీమతి.



మరసుకోల సరస్వతి బీసీ సంక్షేమ సంఘ యువజన సంఘ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, మండల అధ్యక్షులు సిరికొండ సాయికృష్ణ, భవన నిర్మాణ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు దూడల అశోక్ గారు జిల్లా ఉపాధ్యక్షులు ధర్మాయి రవి,, తెలిసంఘ నాయకుడు మెంగ్రే మోహన్,జూఘెం చైర్మన్ అలీ భాయ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా అంజనేయులు, సంఘ సభ్యులు అల్లే శ్రీకాంత్, పద్మశాలి సంఘ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ గారు,తిరుపతి, లింగన్న గారు తదితరులు పాల్గొన్నారు